# దార్శనికుడు 'అంబేద్కర్'

## పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు, ప్రజాసంఘాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో ఘనంగా నిర్వహించారు.

- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లోని జీవీకే చౌరస్తా వద్ద నవ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయా రెడ్డి తోపాటు పలు సంఘాల నేతలు బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని నివాళులర్పించారు.
- ఫిలింనగర్ లోని మహనీయుల విగ్రహాల చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే దానం నాగేందర్ స్థానిక కార్పొరేటర్ వెంకటేష్ నివాళులర్పించారు.

### అంబేద్కర్ ఆశయ సాధన.. ప్రతి ఒక్కరి లక్ష్యం

మణికొండ: జ్ఞానం మానవజీవితానికి పునాది అని చాటి చెప్పిన భారతదేశ రాజ్యాంగ నిర్మాత సమసమాజ స్వాప్నికుడు బడుగు బలహీన వర్గాల వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని నాయకులు, అధికారులు, యువజన, కుల సంఘాల పెద్దలు పిలుపునిచ్చారు. ఆయన జయంతిని పురస్కరించుకొని కాలనీలు, సంక్షేమ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పలుచోట్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- రాష్ట్ర ముదిరాజ్‌సంఘం కార్పొరేషన్ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ, మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కె నరేందర్, మాజీ వైస్ చైర్మన్ కె నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, శైలజ, వందన, శ్వేత, మీనా, నార్సింగ్ మున్సిపాలిటీ కమిషనర్ టి కృష్ణమోహన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి వ్యవసాయ కమిటీ చైర్మన్ వేణు కుమార్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్ట గణేష్ మాదిగ, రామేశ్వరం నరేంద్ర మాదిగ, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో..

మైలార్‌దేవ్‌పల్లి: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహాలతో పాటు చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

### అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

వెంగళరావునగర్: అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని వినియోగదారుల ఫోరం జాతీయ కార్యదర్శి పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కళ్యాణ్ నగర్ వెంచర్ శ్రీ సారథి సొసైటీ లోని ఆదర్శ ఫౌండేషన్‌లో అనాథ పిల్లల మధ్య అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు రజిత , సంధ్య , వెంగళరావునగర్ డివిజన్ నాయకులు రాణి, కుమారి, సంఘసేవకులు మాచర్ల పీటర్ పాల్,నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.


డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్


పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మహేష్‌యాదవ్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు భాను ప్రకాశ్, చంద్రశేఖర్, విజయ్, సుభాష్

### రాజేంద్రనగర్ నియోజకవర్గంలో..

బండ్లగూడ: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్, బుద్వేల్, శివరాంపల్లి, రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ కార్యాలయం, బండ్లగూడ, హిమాయత్ సాగర్, తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ బండ్లగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.
- బీఆర్‌ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి బండ్లగూడ చౌరస్తాలో బీబీఆర్‌ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రావుల కోళ్ల నాగరాజు, రవీందర్ రెడ్డి, రాముడు యాదవ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.
- హిమాయత్ సాగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శంకరప్ప,ఆంజనేయులు, ముద్దం రాము, జి రాజు, ఎం నాగేష్, జి జ్ఞానేశ్వర్, మహేందర్, యాదవరావు, రాజేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు సూచించారు. సోమవారం శంషాబాద్ పట్టణంలో అంబేద్కర్ ఉత్సవాల కమిటి చైర్మన్ రాచమల్ల చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్, మాజీ కౌన్సిలర్లు చెన్నం అశోక్,అజేయ్, జాంగిర్‌ఖాన్, ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దిలేటి, మైలారం సులోచన,ప్రవీణ్ గౌడ్, మందరవి, రాచమల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మంచర్ల మోహన్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్, పార్టీ ప్రధాన కార్యదర్శి గౌష్‌పాషా, నర్కూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, చౌదర్‌గూడ అధ్యక్షుడు కొమ్మగోపాల్, నాయకులు రాజేందర్, రమేష్, గుంటి చరణ్ పాల్గొన్నారు.

### శంషాబాద్ మండలంలో..

శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ తన్వీరాజు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు మల్లికార్జున్, గోపాల్, నర్సింహ, నసీరోద్దీన్, యాదయ్య, అచ్చితలతో పాటు పలువురు నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తదితరులు

### ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో..

వ్యవసాయ యూనివర్సిటీ : భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ జయంతిని కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత కొనసాగించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

- ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్ పీ ప్రశాంత్ ఆధ్వర్యంలో , వెటర్నరీ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి జ్ఞాన ప్రకాశ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో రిజిస్ట్రార్ రిజిస్టర్ శరత్‌చంద్ర ,కిషన్ ప్రదీప్ కుమార్ సతీష్‌కుమార్ తోపాటు బోధన బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

### బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో..

ఎర్రగడ్డ: బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బోరబండ వీకర్ సెక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఏడీ మధు, సీనియర్ నేతలు విజయకుమార్ , వసంతారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంజీవ, నర్సింగరావు, దాసి శ్రీకాంత్, బాలక్రిష్ణ, ప్రభాకర్, తరుణ్, దార్సింగ్ ,సెబాస్టియన్ తదితరులు పాల్గొన్నారు.

- ఎస్సార్టీ నగర్ లో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఎస్సీ సెల్ నాయకుడు బొట్టుశివ, కృష్ణమోహన్, విజయకుమార్, అబ్బాస్, కిరణ్ కుమార్, నారాయణరెడ్డి, ధర్మ, సునీత, పద్మ, తులసీరాం, కాశీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ వికాసానికి విద్య దోహదం

హిమాయత్ నగర్ ,ఏప్రిల్ 14: సమాజ వికాసానికి విద్య ఎంతగానో దోహదపడుతోందని, పేద విద్యార్థులను వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యా య సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ అన్నా రు. తపస్, యూత్ ఫర్ సేవ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నారాయణగూడలోని కేశవ మెమోరి యల్ హైస్కూల్లో పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న ప్రభుత్వ స్కూళ్లకు చెందిన పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే పాలిసెట్‌లో సులభతరంగా సీటు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో తపస్ నగర అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి వీరేష్, ప్రతినిధులు అనిత, రజినీ కుమారి, కళావతి,ఉషారాణి, లక్ష్మీనారాయణ,మల్లికార్జున్, కాశిరావు, పండరి,రజిని,వీరకుమార్ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్14: రక్తదానం ప్రాణదానంతో సమానం అని అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు తెలిపారు. కాటేదాన్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో సోమవారం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్థానిక ప్రాంతాలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం


ఫిలింనగర్ ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిబ్బంది

బంజారాహిల్స్,ఏప్రిల్ 14: జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ఖైరతాబాద్ నియోజకవర్గంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రతియేటా ఏప్రిల్ 14నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిలింనగర్, జూబ్లీహిల్స్ ఫైర్‌స్టేషన్లలో సిబ్బంది విధి నిర్వహణలో అమరులైన వారికి రెండునిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి అర్పించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ వారం రోజుల పాటు అనేక రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తామని జూబ్లీహిల్స్ ఫైర్ స్టేషన్ అధికారిసా సాయిరెడ్డి తెలిపారు.

## కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి


హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న పి.జె.చంద్రశేఖర రావు

హిమాయత్‌నగర్,ఏప్రిల్ 14: దేశంలోని కార్మికవర్గం పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని పలువురు వక్తలు అన్నారు. సోమవారం హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో అంబేద్కర్ ఆలోచనలు, కార్మిక చట్టాలు– నాలుగు లేబర్ కోడ్ ల అమలు అనే అంశం పై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కార్మికనేత, మాజీ ఎమ్మెల్సీ పీజే.చంద్రశేఖర రావు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక సమస్యలను ఎదుర్కొంటూ, శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సదస్సులో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. ప్రేంపావని, ఎన్. కరుణ కుమారి, నేతలు హసీనా బేగం, పానుగంటి పర్వతాలు, శ్రీనివాస్, రామస్వామి,శేఖర్‌రెడ్డి,పి.వెంకటయ్య, బి.కిషన్, ఉమర్‌ఖాన్ పాల్గొన్నారు.

## కళలను, కళాకారులను ప్రోత్సహించాలి

హిమాయత్ నగర్,ఏప్రిల్14: కళలను, కళాకారులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని నిత్యగాన తపస్వి డాక్టర్ సి. హెచ్. త్రినాథరావు, సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి.పి. అంజనీ కుమారి, రచయిత డాక్టర్ ఆలూరి విల్సన్ అన్నారు. జీపీఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకల ఈ సందర్భంగా సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఆలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో ప్రముఖ వ్యాఖ్యాత రజినిలీజ్ కు సుమధుర భాషిణి బిరుదును అందజేసి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జీపీఆర్ట్స్ అధ్యక్షుడు పి.నాగేంద్ర రావు, ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస నాయుడు, ప్రతినిధులు వంశీకృష్ణ, కామేశ్వరరావు, కె.సురేష్, అచ్యుత, రజిని, జ్యోతి, ఎన్.ఇందిరా, రేష్మ, కృష్ణమూర్తి, రాజారావు, వేణుగోపాల చారి పాల్గొన్నారు.


**చలివేంద్రం ప్రారంభం**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆంధ్రా బ్యాంక్ సర్కిల్లో అరుణాచల శివ సేవా సత్సంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. – మణికొండ


బండ్లగూడలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు


బండ్లగూడ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి నివాళులర్పించిన రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ పటోళ్ల కార్తిక రెడ్డి


నార్సింగి మంచిరేవుల ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల పెద్దలు


బోరబండ వీకర్ సెక్షన్‌లో..


కోకాపేట గ్రామంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



కేబిదొడ్డి గ్రామంలో..


శంషాబాద్ పట్టణంలో.. బీఆర్‌ఎస్ నాయకులు మోహన్‌రావు, బుర్కుంట సతీష్, తదితరులు


యూసుఫ్‌గూడ అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్





నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ ,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, గడ్డం ఆదాం, శ్రీనివాస్, భిక్షపతి, రవికుమార్ తదితరులు


హైదర్‌గూడ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీహాల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిటీ సభ్యులు


హిమాయత్‌సాగర్ పరిధిలో ..


మణికొండ శివాజీనగర్ కాలనీలో ..వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, కుల సంఘ పెద్దలు తదితరులు


ఎర్రగడ్డలో..


జూకల్ గ్రామంలో







బంజారాహిల్స్ డివిజన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ,అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధి కె. భగవాన్ దాస్ తదితరులు


నారాయణగూడలో..బీఆర్‌ఎస్ నేతలు కొల్కుల శ్రీకాంత్, యాదగిరి, బాబు, రామకృష్ణ, రఘు పాల్గొన్నారు. – హిమాయత్ నగర్


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నవ యువ నిర్మాణ అధ్యక్షుడు నవీన్ యాదవ్


పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న రవి శేఖర్‌రెడ్డి


రహమత్ నగర్ చౌరస్తాలో..కార్పొరేటర్ సీఎన్ రెడ్డి


ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో..


ఫిలింనగర్లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్


వ్యవసాయ యూనివర్సిటీలో..